UNIVERSAL LIBRARY
OU_204991
UNIVERSAL LIBRARY

# మృత్యుంజయం

[illegible]
[illegible]
[illegible]

రవపెద్ది బుచ్చి సుందర రామశాస్త్రి

వలయువారు:—

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81·6 S95M Accession No. T 4741

Author సుందరరామశాస్త్రి, వి

Title మృత్యుంజయం 1946

This book should be returned on or before the date last marked below.

బుచ్చన్నా !

ఎంతపని చేసావు ! చిరంజీవి నమశ్శివాయ కోరికపై 'ఒక లంబోదరుడైన పుత్రకుడు' అంటూ ఆషామాషీగా ఆరంభించిన దెల్లా—అగాధ తలాలనూ, ఉన్నత శిఖరాలనూ అంటి, అష్టోత్తర శతంచేసి, చివరకు '.రో వెన్నెల చీకటుల్ గలసినట్లీ సర్వతా గ్రాన నున్నారే !' అంటూ మమ్మెక్కడికి తీసుకెళ్ళి వదిలావంటేనూ! నీ హాస్య తరంగాల అడుగున, ఇంతటి సంస్కార పరిణతీ, ఇంతటి శాంతరసగర్భమూ వున్నదనుకోలేదు. పంచవటి తోనే తలమున్కలై, శబరితో కాలు నిలువద్రొక్కుకోలేకపోతున్న మాకు ఈ మృత్యుంజయుముతో 'నావంబోలి ప్రయాణమైనది మహానంద ప్రవాహమ్ములో భావం బెచ్చటికో !' మా బుచ్చయ్య యింతటి సంస్కార వృద్ధుడైనా, నువ్వు చెప్పినట్లు 'పెద్దంజేయ మనస్కరింపదు నిన్ను' మా యీ చనవును మన్నించవూ? 'ఆ ధావళ్యంతో కన్నులు పగిలిపోతూ' కూడా 'బాబుగారూ' అంటూ నవ్వుతూ ఎదురు వచ్చే నిన్నెప్పుడు కౌగిలించుకుంటానా అని యెదురుచూచే.

10—1—45<br>
మచిలీపట్టణం

మిత్రుడు,<br>
కాటూరి వేంకటేశ్వరరావు.

# మృత్యుంజయ స్తవం

శ్రీ కైలాసనగాధివాస ! కరుణాసింధూ ! జగత్ప్రాణబం
ధూ ! కల్యాణగుణావహా ! సకలదుర్దోషాపహా ! దేవతా
నీకాభ్యర్చితపాదపంకజ ! భవానీనాథ ! గంగాసనా
థా! కైవల్యమయా! చతుర్నిగమగేయా! తండ్రి! మృత్యుంజయా!

అకలంకా ! నిజమౌళ్యలంకృతమృగాంకా ! సర్వలోకైకనా
యక ! పాదాశ్రితపారిజాతక ! మునీంద్రారాధితా ! నాదబిం
దుకళాతీత ! సురాసురప్రకరపాథోజాతఖద్యోత ! సా
యకితాజ్ఞాతదశేక్షణా ! శరధితూణా ! తండ్రి ! మృత్యుంజయా! 2

ఓ విశ్వేశ్వర ! ఓ నితాంతమధుపానోద్రిక్తమాతంగక
న్యావీణాస్వనదత్తచిత్తనటరాజా ! సుంత విన్పించుకో
లేవా మామొఱ, యొక్కమాఱయినరాలేవా, యిటన్ మాపయి
న్నీవాత్సల్యమొకింతయున్ జిలుకవేసేలేవ, మృత్యుంజయా ! 3

ఆ కైలాసనగాన సేకు నొక నృత్యం బుండినన్ జాలునో,
లోకం బెంత యపోహలోనఁ బడెనో లోలోన నిన్గూర్చి నీ
వాకర్మంబు నెఱుంగనే యెఱుఁగవా ? యార్తాపనత్వమ్ము చేఁ
గాకున్నన్ విడియాకొసంగి తొలగంగారాదె ? మృ.... 4

మెడ నాగయ్యొక నొక్కటే బుసబుసల్, మేనన్ సగంబైనయా
బిడతో నీకెఁక నెప్పుడున్ గుసగుసల్, వీక్షించి మీచంద మె
క్కడలేనంతగ నెత్తిపై రుసరుసల్ గంగమ్మకున్, నీచెవిన్
బడుటేలాగునొ మా మొఱల్ తెలియదప్పా ! మాకు మృ.... 5

హరిచే ముగ్ధతఁజెందవచ్చును త్వదీయాకారముం జూచి, లో
నెఱుఁగంజాలకపోవవచ్చు నిఁక బ్రహ్మేంద్రాదులే పూర్తిగా
బరమంబైన భవత్ప్రభావమును, లాభంబేమి ? మమ్మెంతగాఁ
గరుణింపంగలవన్న దొక్కటె ప్రసక్తంబయ్యె ! మృ.... 6

నీ చక్కందన మేమి వెఱుంగమినొ, రానేరావె యీకాలపుం
బోచాయింపులముం డిఁకెక్కడనిచేమో జాడలేకుంటివే,
నీ చంద్రార్ధకిరీటసంస్మరణతోనే చొక్కుచుండంగ నీ
ఘావక్రం బిఁకఁ గొంకనేల విజయంబున్ జేయు మృ.... 7

నోటన్ బల్కఁగరాని పాపముల నెన్నో చేయుచున్నాఁడ, ఆ
మాటే పట్టదు నాకు, నీవయిననున్ బట్టించుకోనట్లె యీ
నాటన్‌గూడను గానవత్తు. ఇటునే నమ్మించి చేఁజిక్కనా
డేటన్ ముంతువొ యంచు గుండెదిగులౌనే తండ్రి ! మృ.... 8

మెదలన్ బాప మొకొక్కఁటే మెవడున న్నెనెల్లఁ గంపించి గా
డిద తన్నుల్‌గద గుండెలో నెవడౌ, నాడే నీవు కాదన్నచో
మొదలాజోక్యమెయుండఁబోదుగద, నీమోసమ్మె మోసమ్మురా
సొదగాఁ దేలిచివైచినావు సుధగాఁ జూపించి మృ.... 9

ఈ చిత్తమ్ము గురూపదేశ విధిగా నే నిల్పఁగాఁ జాల నా
భీచక్రమ్మున, నిన్ను నేదొయొక చిద్బిందుస్వరూపమ్ముగా
నా చూపుం బఱగింపఁజాలఁ, గరుణన్ నా ప్రాణలింగమ్ముగా
నా చుట్టుం దిరుగాడు బిడ్డవయి యున్నంజాలు మృ.... 10

ఎడమీకుండగఁ బైన వచ్చిపడు మా యీ పాపపంకమ్ములన్
గడుగంగాఁ దలదాఁల్చికొంటివటరా గంగామహాదేవి, నీ
యెడ దాకొల్పెడి మాదు పాపముల నీవెల్లప్డు శాంతిల్లఁజే
సెడుపొంకెన్ పడుణేందుశేఖరుఁడవై చెల్వొదె మృ.... 11

సిరిగాఁ బార్వతిగా సరస్వతిగ స్వశ్రీ రాణఁ బెన్నారఁగా
హరివై సాంబశివుండవై యజుఁడవై యాద్యంతశూన్యుండవై
చిరనూత్నంబుగఁ దేజరిల్లెడి నినున్ చిజ్జ్యోతి నీనాటి యా
త్మరుచిన్ నేనొక చంద్రచూడునిగనే ధ్యానింతు మృ.... 12

పరిపూర్ణంబయినట్టి నిర్గుణపరబ్రహ్మమ్ము పేరే చెవిన్
జొఱ దేచిత్రమొకాని, సుంత చెవికిన్ సోకంగ నీచంద్రశే
ఖరనామ మ్మొకయింతలో మనసుఁ బొంగంజొచ్చు. నొక్కొక్క పై
ఖరిగా నొక్కొక బుద్ధి వర్తిలెడునుం గాదయ్య మృ.... 13

పెద్దంజేయ మనస్కరింపదు నినున్, బిడ్డన్ వలెన్ జూచుచున్
ముద్దున్ జేయుచు ముచ్చటాడుకొనుచు న్నూపండు నన్నోయుచున్
సుద్దుల్ సెప్పుచుఁ జెప్పిన న్వినుచు నింజొక్కించుచు న్జొక్కుచున్
బ్రొద్దుల్ పుచ్చుట లున్నఁజాలు నిరతంబున్ గోర మృ.... 14

ఒక బిల్వార్చనయేని వీఁడెఱుఁగునో, యొక్కొక్కచే యొంటిమీఁ
దికి నిన్నేఁడుఱవచ్చి యొక్క శివరాత్రింగాని వీఁడుండెనో,
మొక మేలాగునఁజెల్లి వాఁడెఱచెడిన్ మోక్షమ్ము నిమ్మంచు నే
టికి నాబ్రొక్కనబ్రొక్కె చాలుననుకొంచేతప్ప మృ.... 15

## మృత్యుంజయ స్తవం

నరజన్మం బెటులిచ్చితో పశుపతీ, నాకంతెఁ బశ్వాదులన్
మెఱుఁగే యెన్నివిధాలఁజూచినను స్వామీ ! ముందు చేజాఱు నీ
పొరపాటున్ సవరించుకోనయిన సద్బుద్ధిన్ బ్రసాదింప, వి
త్తైఱ గౌ పాలన యిందెకాని మఱి యెందే కద్దు ? మృ ... 16

ఏఁ బైకిన్ దెగఁ బండితుఁడనని పేరేకాని నాలోని కేఁ
బోఁబోవంగను జెప్ప లజ్జయయిపోవున్ నేను నా బుద్ధికే
యే బొడ్డూడని బిడ్డనో యగుదుఁ దండ్రీ ! నిక్క మీపాటిదే
నాబండారము, త్రోవ నీ విడకయున్నం గాదు మృ.... 17

ఎఱుఁగన్ నిన్నవకాశ మెక్కడిది ముందీ ప్రుక్కునంబోవు నూ
పిరినే ఎంత విశేష మున్నయదియో విశ్వప్రయత్నమ్మునన్
గుఱుతింపంబడునాటికే ముగియవే సూతేఁడులుంగూడ, నే
విరమింతుం జతనమ్ము నీకునయి నీవే రావె మృ.... 18

ఒక లంబోదరుఁడైన పుత్రకుఁడు మున్నున్నట్టిదే నీకుఁ జా
లక కాఁబోలును సృష్టిఁజేసితివి యీ లంబోదరుంగూడఁ, దీ
గకుఁ గాయన్ బరువౌనకాని, కుడుముల్ గల్పించి యవ్వాని కే
లొకా యివ్వానికి నొక్కమైని యిడుమల్ మొల్పింతు మృ....19

నవరాత్రుల్ గద దేశమంతటను ఈనాఁడేని నాయింటిలో
శివరాత్రుల్ జరిగింపఁగావలెనె ? నే సేవించుటా దేవినే
యవునేనీ యిటు కూటికే మొగమువాయంజేయునే ? యాదిభి
క్షువుపీ వాయమ యన్నపూర్ణ మెటులౌకో ? పాటి మృ.... 20

గజగర్భమ్ముగఁ బైకిఁ గన్పడని నా కష్టాలఁ బోకార్పఁగా
నిజ మీ వొక్కఁడవే సమర్థుఁడవు కానీ యేమిలాభమ్ము, నీ
యజమానత్వముచేత నింటను 'మనుష్యాణాముకే' లేదుపో
యజమానాయకు' నైన లేక తల దుబ్బైపోయె మృ.... 21

ఈ నాకే యనికాదు, నీక యునఁగానీ నేటి కాలానఁ బూ
ర్ణానుస్వారము ముష్టియేసి కపనంబన్ దాన, నన్నేటికె
పూన జేసితివో, ప్రమాదములు దేవుండేనియుం బొందునో.
నే నేమంచనుకోవలెన్ దెలుపవో నిన్ గూర్చి మృ.... 22

ఏదో నీకొాక దేవిగాని యిఁక నేవేవో సవాలక్ష లా
వాదేవీ లయిపోయె మాకు, జటుగుంబా పెట్టు, లే కొండనో
లేదా యే గుహలోనో పట్టకొాక జోలే దాగియుండంగ, మే
మే దేవుళ్ళమొ విశ్వమూర్తులమొ నీవే తెల్పు మృ.... 23

## మృత్యుంజయ స్తవం

కొడుకుల్ కొమ్మలు గాక వేఱెవరు లోకుల్ ? పేరియుండెల్ల నీ
యెడ లేకుండిన క్షుత్పిపాస లన లెట్లేర్పడ్డవో ? శక్తియు
క్తుఁడవై యుండుట నీవె దాకొలిపియుందో తెల్పవైతివు, తు
మ్మెదు దీవించెడువాఁడ మాకు నొక మేమేకామ ? మృ.... 24

గాలిన్ మేయుచు సర్ప మాకలిని బోకార్చంగఁ. గుండేలు డా
కాలిఁ నాకుచు దాహ-మార్చికొనఁగాఁ, గానంత లివ్వానికే
చాలన్ లేక జనుం డిఁకేమి యనుచున్ సంతోషవారాంబునిధిన్
దేలంగావలె సృష్టికెల్ల మొనగానింబోలె మృ.... 25

మేమీ భూమిని పొట్టకోసమయి ఏమేన్ జేసుకేవెప్పునే ?
ఏమీ నీకది లేకపోఁగఁ బయిగా నే పాపపుణ్యాలహో
ఈ మానెత్తినవేసి పుద్దుటయి మేలే ? ఎందు కేర్పడ్డ హాం
గామా ? ఆకలియున్న దెల్ల నఁటంచంగారాదె ? మృ.... 26

బొక్కెండన్నము పుట్టఁబోవదనరే, పూర్వార్జితం బేనియున్
దక్కంబోవదు ముక్కుమూసికొని పుణ్యంబంచు పాపంబటం
చిక్కాలమ్మునఁ బెట్టుకొన్నయెడ. నే దేయెత్తుఁబైయెత్తునన్
బొక్కం ద్రోసెడువానిదే ప్రథమతాంబూలమ్ము మృ.... 27

ఉండంబోవనుగాని యుద్వేపయి మున్నున్నన్నినాళ్ళింకఁ బ
ట్టెండన్నమ్మన కెన్నొ రోశలను గొట్టెన్ జేనెఁడా పొట్ట జి
ట్టెండౌనాల్కను గూడఁగట్టుకొని చుట్టెన్ బాః ముల్ తట్టుబం
డెం, డీజన్మము నిమ్మటంచు నెవఁడేడ్చెన్ ధుండ్రి మృ.... 28

ఉండంగా వలెనొక్కొ నీకొలఁదె యేవో వెండిబంగారపుం
గొండల్ రెం, డొకఁడైన బిచ్చలకు మాకున్ బంచియీరాదొ, యొ
క్కొండీ ళ్లొక్కఁడు బిల్లగాఁగ దుర నీకున్ నిండెనే మాకు ఈః
గుండుల్ బండ పెద్దాల గొట్టితి పృథక్కుల్ మేలె ? మృ.... 29

ఊళ్ళేయేలెనొ లేకయున్నయెడ నిం కూళ్ళాళ్ళలో నీళ్ళవా
విళ్ళేమో నెవొ షేరికిన్ వలసెడిన్, విత్తమ్ము చేనున్న చో
నాళ్ళన్నింటిని గూడఁదీసికొని గండాభిల్లులున్ దాంతియా
భిల్లుల్ సైతము పిల్లులయ్యెదరు నువ్వే నేఁడు మృ.... 30

అల్లాగే వననీయకే తిరిగి నీ వామాటకే రాగ ఇ
ల్లిల్లే, నున్నకు నఃన్నె హళ్ళికిని హళ్ళేగాదె నీ శాంబరీ
భిల్లత్వమ్మను, దాని కెచ్చటనొ నీవే దూరి యేనాడొ బి
స్మిల్లాకాగను లెక్కకొ జమక యీ మేమింక మృ.... 31

## మృత్యుంజయ స్తవం

పల్లెత్తంగనె కళ్ళమంతపడు తుప్పర్లంచు లోనెంతువో
అల్లాకాదుర ఫక్తు రొక్కముర ఆ 'ఆల్లాడి' నిల్వంగనే
అల్లల్లాడుర అద్దియిద్దియటరా హైకోర్టత్రం దెంతరా !
యెల్లన్ నీవయికూడ రాలెడిది వి త్తే లేదు మృ.... 32

మావాడంగల పాలవాఁడు నయమే మానెండు నింకెన్నియో
గావించున్, మఱి చేతుపీ వయిన నొక్కం డిన్నిరూపాలుగా
ఈ వేదీ యటు కళ్ళఁజూడగలవే యేరోజు రొక్కమ్ము; నీ
దేవత్వమ్మున నేమి మృత్తికయు లేదే తండ్రీ మృ.... 33

నాకీనాటను జీవయాత్రకె టికాణాలేక నావల్లనే
లోకంబన్నది నిల్చియున్న దనుచున్ లోలోన నన్కొందునే,
నీకెట్టుల్ గుదిరెన్ జగం బఖిలమున్ నీదయ్యెఁ గానట్టులన్
నాకంటెన్ నిరుపేదగా మనెడి పంథా ! తండ్రీ మృ.... 34

నడువంగావలె వ్యాజ్యమందు నెదో గ్రంథం, బట్లు కాకుండినన్
నడుపంగావలె నేదో యౌషధముసైనన్ వ్యాధి, కీ రెండు నొ
క్కెడనే చొప్పడెనేనిఁ జెప్పవలెనే యెల్లప్డు పాల్ పెగ్గు కా
విడు లేవేళను నేతిజుత్త లొక డబ్బేకాదు మృ.... 35

ఈ మమ్ముం గనిపాఱవేయుటయెగానీ పామరత్వం బటం
చేమీ పెట్టుకొనంగవైతిగద ! నీ కేలయ్య కైలాస, మీ
భూమిన్ సంతతి నింత యుంచుక సుఖంబో కష్టమో యేకమై
మేమున్ నీవును గూడి యుండె మనుటల్ మేల్గాద ? మృ.... 36

పద్దుల్ వ్రాసి గడించుకొన్నదెదియో పద్యమ్ము లచ్చందునన్
గ్రుద్దింపంగను దెచ్చిపెట్టి యిదిగో ! చూపించితి, నాయొద్ద నీ
యొద్దంగూడను సర్వమంగళము, నాకో నీకొ యీమీఁద నిల్
దిద్దన్ బాధ్యత వచ్చి తేల్చుకొనరాదే తండ్రి ! మృ .. 37

మొదలున్నట్టి యశీతివత్సరములలో ముఖ్యమ్ములైనట్టి వే
పదిపైనో ననుఁ బట్టిచూచియును లాభంబేమిలేకే చెవిన్
గదపాయించుక వెళ్ళిపోయినవి, యీ కాలానకున్ జాలబె
ట్టిదమై యుబ్బసమొందె ప్రాణములఁ దోడెన్ దండ్రి మృ.... 38

ఏ చుట్టమ్ములఁ జేరుదున్ ముదిమి రానేవచ్చె. నీవైపుగన్
నాచూ పిప్పటిదాఁక పెట్టుకొని సంతానమ్మునే చూచుకో
నోచన్ దిన్నగ, నేడు చూచెదరు కాల్ నొవ్వంగఁ జేనొవ్వఁగా
నీచిత్తం బెటువచ్చునో యటులె కానీ తండ్రి మృ.... 39

## మృత్యుంజయ స్తవం

సుడిగుండమ్ములఁగూడఁ దప్పుకొనుచున్ చుక్కాని లేకుండనే
నడిగోదావరి లోపలన్ బయన మ్మెన్నాళ్ళు సాగించెనో
గడుపంతంబొచ్చెను పాపికొండలను భగ్నంబేల గావింపకే
పడవన్ నిల్పితో, ప్రాఁతనింక నొక చేవంజేతో మృ.... 40

ఒక యాఘాతము మీఁద నొక్కటిగ నెన్నోయన్ని యీలాగు పం
పకమే, దీనికి నీవె కారణమొ నా ప్రారబ్ధమే హేతువో
ఇఁక నా ప్రస్తుత జీవితాచరణమే యీయింతకున్ మూలమో
సకలజ్ఞుండవు నాకొకింత యెఱిఁగించన్ రాదె మృ.... 41

పూలం బూజలొనర్చుచుందుఁగద యే ప్రొద్దున్, గతిఁ జెంగడా
కాలంబెంతయొ, యొక్కపల్కయిన పల్కంబోవె నీనోటి ము
త్యా లవ్వెక్కడ రాలునో పదిలమయ్యా! యేటి నానీటిము
త్యాలేనీ యిటు చల్లనీ తపన చల్లారంగ మృ.... 42

వేళన్ నీకు నివేదనం జరిపి నీవే సర్వమైనట్లుగా
లోలో భావనచేయుచుండుటె మహాలోపమ్ముగా వేదనా
జాలం బైనది యింక జాలమయినన్ జ్వాలాకృతిం దాల్చెడిన్
మేలోయయ్య! యింకైనఁగాని మఱి నీ మేల్కొంట మృ.... 43

పవళుల్ రేలును బగ్గుబగ్గుమనుచున్ బాధాసహస్రాల ఖాం
డవమట్టుల్ దహియింపఁగాఁ బడుచునుండన్ నాదుదెందమ్ము, తాం
డవమా నీకట నొక్కమై డమరుకధ్వానమ్ముతో, నీ వాకం
డవుగా కింకొక తండ్రి యెవ్వఁ డిటు చేయంగల్గు ? మృ.... 44

పేఁడుల్ నిండినయట్టియాతఁ డిఁక పై నెన్నాళు లిందుండురా,
నేఁడున్నిన్నయటంచు గాదుగదరా నీజాడ గుర్తింప న
ల్లాడంజొచ్చుట, 'బారెడయ్యెఁ బగలెల్లన్నేఁడు' నన్నట్టుదై
యీడాడం బరిహాసపాత్రుఁడయిపోయెన్ వీఁడు ! మృ ... 45

సుకమున్ గష్టము నెంచిచూచుకొనురోజుల్ పోయి యేమౌదునో
ఇఁక నీ దేహమునుండి జారుకొనఁగానే కొట్టుగుంజంత యన్
పికరే పట్టి పలార్పుకాల మొకఁ డావేశించెడిన్ హస్తమ
స్తకసంయోగముచేఁ గుదిర్చి పలిఁజేర్చున్ రాద మృ.... 46

ఆఘాతం బిది యెంత తీవ్రతరమో ! యాత్మార్థమున్దానికే
వ్యాఘాతం బయి నిట్టనిల్చి కవనం బానాటి కాఘాలనుం
గాఘూఽన్ జదువంగఁబోయినది యీ కాసంతప్రాణాన వెం
తా ఘోషన్ నెలకొల్పినాఁడ, వెప్పుడో యంతమ్మ మృ... 47

ఎండంగట్టగచేసు దేహమును, నీవే కంటికిం గానరా
కుండన్ బుచ్చుకొసంగచేసు నొకగా నొక్కండు ప్రాణాహుతిన్
రెండున్ రెండయిపోయె, తగ్గదెదియున్ దేజాయు నీనాటికిన్
నిండుం బ్రాణము కెంత వచ్చినదిరా నీవల్ల మృ.... 48

సరితే మానవకోటి యీ వెలుపలన్ సంసారచక్రాననే
దొరలన్ జేకిటులుంట, లో నొకటిరెండున్ గావె షట్చక్రముల్
వరుసన్ బేర్చి బిగించినావుగద యబ్బా ! నాగపాశాలతోఁ
దరియింపం దరమౌనె సకరుణచేతుంగాక మృ.... 49

దాహంబాఱునె నీదు నామసుధచేతన్ మంచితీర్థమ్మనే
దేహం బుండెడిదాఁకఁ ద్రాగవలయున్ దీరన్ వలెగాని, 'దా
సోహంసోహ' మటన్న మాత్రాన మనుష్యప్రాణికిన్ దృప్తియే
'కోహంకోహ' మటంచు నిన్ను నిలవేయుంబోక మృ.... 50

ఫలముల్ భక్ష్యము లెన్నియుంచినను మా ప్రాణానిలంబందునే
నిలుచు న్నీమనసంచు లో నెఱుఁగకే నీకేము చేఁజూపి ని
చ్చలు భక్షించుచు సంతసించెదము నిన్ సంతృప్తి నొందించిన
ట్లిల మా మానవజీవితమ్ము సకలమ్మీలాగె మృ ... 51

తొడుగ ట్టీడుచుకొంచు దేహమును ఎదో పొట్టకై చూచున
క్కడికే నాతల పట్టిపోయెనని, పైగా నూరకోలేక నీ
గొడవంగూడను గోరితెచ్చుకి యిటుల్ కూరాకునైపోతి, నీ
పొడగన్పట్టనిమాట నేమి మునుగుం బోపోయి మృ.... 52

మే మిష్టంబయినట్టులన్ జెపుల తమ్మెల్ పట్టి యాడింప నీ
వేమో నిత్యమొనర్చు నృత్యమున నింకేదో విశేషంబుగా
లో మన్నించుచునుంటివేమొ యిదిపోలున్, బోలదేయున్న నీ
కామై దుర్విషమే గళాభరణ మెట్లౌనయ్య మృ ... 53

లాలింపందొరకొన్నచో మకుటుపిల్లల్ సైతమున్ విందు, రే
వేళన్ నేనిటు లెంత వేడినగనన్ వేంచేయ, వీకూడు నీ
నీళల్ నాకు హితమ్ముగా వెడుదుగా సపందు చేకుండినన్,
జాలింబెట్టగ నేమి సమనసు పాషాణంబ ? మృ ... 54

ఉమ నీకిచ్చి వివాహమున్ సలిపినారో చెప్పు మా మేనకా
హిమవత్పర్వతరాజు, లేనటనటో సవామెం జేపట్టి యా
యమచేతన్ సపతాను గంగమనుమోయంజేయుచున్నావు పా
పము ! దేహార్థ మొసంగిన ట్లొసంగ నేలాసయ్య మృ.... 55

నడువన్ నిత్యము వేఁడికోవలయునే నా కాళులన్ నేను, నా
నడతన్ దిద్దఁగ నంతరాత్మ పనుచున్ నాలోన నెల్లప్పు డుం
డెడి నిన్నేల స్మరింపఁగావలయునో నే? నన్నదే మిక్కిలిం
గడుసుంబాటెను, నన్ను నే నెఱుఁగు మార్గంబేమొ మృ.... 56

నీవేమో త్రిజగత్ప్రభుండ వనుచున్ నే నింతకాలమ్ము నీ
సేవం జేసితి, నేటికిం దెలిసివచ్చెం జుమ్మ నా సేవకే
నీ వెల్లప్పుడు వేచియుందువని, నే నేకాగ్రభావాన నా
యావద్భారము మోపఁ జప్పినటు మోయంబోవ ? మృ.... 57

నీతోడన్ పిల్లట్లు పట్టుకొనుకంటెన్ నేటి యే తారతో
బాతాఖానీని బెట్టుకొన్నఁ గడచున్ బబ్బంబు లెన్నేని, నీ
చేతం బడ్డదియే మొదల్ క్రమముగా జీవచ్ఛవంబైతి, నా
వ్రాఁతన్ నే ననుకొందు నేమిటికి దూఱన్ నిన్ను మృ.... 58

ఈవే సృష్టియొనర్చుచున్నయెడ మ, మ్మిట్టూపులన్నట్టివే
రావేమో ! మఱి మాకుంగూడను గుమారస్వామియార్మోములో
యావిఘ్నేశు గజాననమ్ములో యవశ్యంబబ్బి మానుండి యె
న్నో విస్తారపురూపు లేర్పడెడివేమో తండ్రి మృ.... 59

నాచేతన్ నుతియింపఁగాబడుటకన్నన్ నీకు గత్యంతరం
బే చూపట్టదొ, నిన్ను లోఁ దలఁచు కొంటేగాని యీపొట్ట కే
దో చందమ్మున నింత పిండమిడవో, యిందేదియుఁగాదు లోఁ
దోఁచున్ నీయెడ నాకెదో సహజ బంధుత్వమ్ము మృ.... 60

యమదాహం బగుచుండ చుక్కయును పేయందోక నా నాల్కపై
అమృతంపుం గలశాలఁ బట్టుకొని నీ హస్తాలఁ జూపింతు, విం
తమహానిర్దయ యొక్క నైపక్షునకే దక్కెం జుమీ, చూచి సా
టిమనుష్యుండెవఁడైన కోరువఁగలండే యిట్లు మృ.... 61

ఆభారం బటు మోయఁగానయిన మోయంబోయెదేగాని నీ
లోభం బెట్టిదియో సుధాకలశముక్ లోకాన కీ వెంతవే
నీ భాగ్యంబకొ ! యట్టి వెన్నొ తినఁగన్ సృష్టించుకోఁజాలవే
ఏ భోగాపురి బొల్లిమబ్బువిధమో యీపైతె ? మృ.... 62

ఇగ నే నొక్క కణమ్ము ముట్టనుసుమీ యీ వల్ల కైలాసముం
దిగి నా యింటికి వచ్చి నాయెదుటఁ దండ్రింబోలి కన్పించి త
ల్లిగ నన్నుం దినిపించి నా పసుకు చెల్లింపన్ వలెన్; గోరుకొం
ద్రుగదా బిడ్డలచేఁ బరాజయము తండ్రుల్ దేవ ! మృ.... 63

## మృత్యుంజయ స్తవం

ఆనాఁ డెవ్వరో పిల్చినట్లులఁగ నా యాలాపనన్ వచ్చియున్,
రానేరానని మోడివేసితివి తీరా కోరి నేఁడిట్టు లా
హ్వానింపన్, మఱి నీకునుం గలవె వేళాకోళ లీనాడు చం
దానన్, నీదియు మాది సర్వ మొక తత్త్వంబెవె మృ.... 64

బుఱ్ఱె పెట్టని కైతఁబట్టుకొని దేవుళ్ళాడఁగాలేక, నా
కెవ్వల్లన్ మఱి ప్రొద్దుపోక. బదులేమీ పల్కవేతేని నిన్
రవ్వంబెట్టెద నాల్కకుం దురదతీరం దప్పు సైరింపుమీ
అవ్వంబట్టి వసంతమాడుదిటిమేనా స్వామి మృ.... 65

సృష్టింజేసినయట్టి నీ వెటుల నన్ శిక్షింతువో చూతు నా
కష్టమ్ముల్ సుఖ మింత పట్టె నెటులో కైలాసమందుండు నీ
యిష్టమ్ముల్ గనిపెట్టబానిసనటోయీ నేను పుత్తుండ, నీ
వ్యష్టిన్ మాన్పి సమష్టికింక నిను నిద్వంజొత్తు మృ.... 66

ముగ్గందు న్నినుఁ బెట్టకుండ విడువంబోనోయి! నీకోసమై
కగ్గం జిత్త మిదెల్ల నేఁడు చెవియొగ్గంబోని నీవే శిరం
బొగ్గంగావలె దేమొకో కడకు, రావో యింద్రి నాతోడుతన్
నెగ్గంగల్గినయేనిఁ గీర్తికరమానే నీకు? మృ.... 67

పందెంబొడ్డితి వెన్కకున్ దిఁగుటన్ పల్కన్నదే లేదిఁకన్
బొందిన్ బ్రాణములుండుదన్క, గడువై పోవంగనేచూడు ము
క్కందాయాన నమశ్శివాయ యని నే గంఠంబు శంఖస్థితిన్
బొందింపంగనె నీకు నక్కడను జిందుల్ గావె మృ.... 68

తంతుల్ లేకయు వానినే నడుపఁ జేతంగాకయుం గాదు, సా
మంతంబూనుట నీదు మంచితనమున్ మర్యాద దక్కించనే
ఎంతోదూరము పోవనేల 'ఉరువే యూపించు లే' పన్న గ
ల్లంతున్ బెట్టినఁ జాలదే కదలు కైలాసంబె మృ.... 69

చింతంజేసెడునట్టి భక్తులయెడన్ జెల్లించుకోవచ్చు, నిన్
పంతంబెట్టెడునట్టి యీ కవులతోనా నీకుఁ బంతంబులున్
గింతంబుల్, వలదయ్య వట్టి రణపెంకెన్ జెప్పుచున్నాను, అ
ల్లంతం దీరెడుకార్యమింక నొక కొండం తౌను మృ ... 70

తిన్నం డంత తెగింపకున్నయెడ ఈతీరేగదా ! యాతఁ డా
కన్నాడంబెఱుకంగనే కుదిరె రోగంబంతయున్ నీ కదే
వన్నెన్ నన్నును దేకయే విడుతువా, వాఁడే నయంబన్నదాఁ
క న్నిన్నేనియుఁ దేకయే విడుతునా ? కానిమ్ము మృ.... 71

నొవ్వంబెక్కెడిదాఁక తెచ్చితివి, నిన్నుం బూలఁ బూజింతునే
యవ్విశ్వాస మిదెట్లు మాటెడినొ వీరావేశముం దాల్చి నే
నెవ్వేవో వెడలింపఁగా పలయునే యీనోట, రావోయి నా
కివ్వేళం గనుపింపవోయి సకలం బీడేరు మృ.... 72

ఉత్తుత్తన్ దలపోతెగాని మొదలీ వుంటేకదా యన్నదే
విత్తై, మొక్కఁగమొల్చి, వెఱ్ఱితలలన్ వేయుంగ నానాఁడు నా
చిత్తక్షేత్రమునందు ఖండపరశూ! ఛేదించి కాపాడు నీ
సత్తా నే దెటు పోయె? కానఁబడ దీషత్తైన మృ.... 73

నీకున్ గేవలమైన రూపమునకంటెన్ ఛాయగా నున్న యీ
లోకంబే ప్రియమంచుఁ దోచెడిని మాలో మా కెటో యట్టులే
నీకన్పట్టుటెట్లైన నేమడిగెదో నిన్ గూర్చియా, నీదు ఛా
యాకారమ్మును గూర్చియా తెలుపవయ్యా మాకు మృ.... 74

నిశ్వాసమ్ము నిశాంతదీపమటు తానే నిల్చు సూత్రమ్ము గ్రం
థాశ్వాసమ్ములలోన లేదు, మొద లీవం చొక్కఁడున్నాఁడ వ
న్విశ్వాసమ్ముఁ గుదుర్చుకోవలయుఁగానీ వట్టి తర్కాలచే
నశ్వంబ ట్లడవిం బడం దొడఁగునయ్యా బుద్ధి మృ.... 75

చేయంజేయఁగ నీదు నామజపమున్ చిన్మాత్ర నేర్పట్ల చూ
చాయన్ దోచినయట్టి యప్పటి సుఖస్వప్నమ్ము నేఁ డెంతఁగా
నాయత్తంబయినన్ లవంబయిన లభ్యంబౌటయే లేదు, తం
డ్రీ! యే దెప్పటి కెంత ప్రాప్తి యిఁక నంతే కాదె! మృ.. 76

లే వీవన్న నిరాశ లేశమయినన్ లే దా మహావ్యాధిలో,
రావో లీలగ నాటిలే కలతనిద్రన్, గన్ను గప్పట్టిరో,
నీవీ జాగ్రదవస్థనే యిపుడు నా నేత్రానకున్ రావలెన్
భావాతీతతఁ గట్టిపెట్టి యిదె నా పంతమ్ము మృ.... 77

వెఱపన్నట్టిదె పోయి చూడ మిసలన్ వేద్యంబయ్యె పటప్రసం
దరియై మృత్యువు నాఁడు కళ్ళయెదుటన్ నాట్యమ్ము సేయంగ, బె
నెఱసో నే ననునట్టి చప్పెటిఁగతిన్, నీవెంతయోఁ దీసి తా
యెఱుకన్ నన్ బ్రతికించినాఁడవను పేరెగాని మృ .. 78

ఒకనిన్ మించిన యోధుఁ డింక నొకఁడయ్యున్ జంపనేలేక చం
పుకొనంజొచ్చిరి రోషవేషముల నా పూలమ్మునంజేసి, సి
దు కృపాలోకన మా శనిన్ గుణసమేతున్ సౌమ్యుగావించి పా
పికె పాపం బనిపించు పారమును మప్పెంగాదె మృ.... 79

ఎన్నండో సతి నన్ను బాసినను నా కేనాటికానాటికే
నిన్నన్నేడనిపించుచున్న వ్యథతో నెయ్యం బవిచ్ఛిన్నమై
యన్నెయ్యమ్మునఁగూడఁ దియ్యదనమే యంతంతకుం దోఁచు ర
మ్మన్నన్ మృత్యువునైన మిట్టులె ప్రియంబౌనేమొ మృ.... 80

నా యందమ్ముల హంస యేమయిన గానన్ వచ్చెనే నీకు, నె
న్నో యేండ్లయ్యెను తప్పిపోయి, యొకటెక్కొక్కొకాకుండఁ ద
త్కాయంబంతయుఁ గూడ స్వర్ణమయమై కైలాసమందున్నయ
ట్లే యూహన్ స్ఫురియించుచున్నది నిజంబే తండ్రి! మృ.... 81

పోనీ యేతరుమూలమందొ యొక పూవుంబోఁడి నాయందునన్
ధ్యానంబుంచి తపింపఁ జూచినటులైనన్ దృష్టికిం బాయునే,
నే నింకన్ జనుదేరలేదె యనుచున్ నీర్వెట్టునే కంట, నీ
మౌనంబే మది కాసగొల్పెడిని సుమ్మా! నాకు మృ.... 82

ఏసౌఖ్యమ్మునుగాని యాస లెవిగానీ లేకె నాతోడనే
యీసర్వమ్ము ప్రపంచమున్నయటుగా నేఁ జేర నచ్చోటి, కిం
తేసూ! యీ మనుజస్వభావము విషంబేనీ విడంజాల ద
భ్యాసంబయ్యెడిదాఁకగాని నిజమయ్యా! తండ్రి! మృ.... 83

ఏదో జీర్ణించినయట్టి వ్యాధియయి పైనెవ్వాని చేపల్వనో
కుదురన్ సంతసమందిగూడ నది తాఁ గోల్పోయి యున్నట్టులన్
వెదకన్ జొచ్చెడి ప్రాణి పీడఁగలదే విశ్వమ్ము నెన్నేఁడులో
కుదుటంజేసుకయుండి, నీవె యెపుడో కొంపోవమ్మ మృ ... 84

ముదిమిన్ గాయము రోఁత వేయుచునె వ్యామోహమ్ము గల్పించుచు
న్నది, చేదేనిఁ దినందినంగఁ గడుఁ దీయందీయనౌ రీతిగన్,
బ్రతుకెంతేనియు భారమయ్యు నిదియే బ్రహ్మాండముల్ నిల్వ నా
స్పదమేమో యనిపించుచున్నది మహాశ్చర్యమ్ము మృ.... 85

వెడలింపంబడి ప్రాణ మింక నెవటో వేఱే స్వరూపమ్ముతో
నొడలిందాలిచి యుండియున్నదియొ యీయుర్విన్ మఱింగాక నీ
యెడ జీర్ణించి జితించిపోయినదొ, నాకెవ్వా రెఱింగింపఁగా
లెడివా రా సతిగూర్చి యెంతకును జాలేలేద మృ ... 86

కడకీ దుగ్ధసమేత మామెకు నెఱుంగన్ రాదొ, నాకేని యీ
యొడలన్ బ్రాణమటంచు నుండువఱకేనో యేమొ, జన్మమ్ము లీ
బడి నెన్నయ్యెనొ యింతకున్ మునుపు మాప్రాణాలచే నీదఁగాఁ
బడ జన్మమ్ము లికెన్ని యున్నవియొ చెప్పన్ రాద? మృ.... 87

కానీ, చాయయెకాక యొక్క యెడ ఆ కస్మత్కృతీకేనియుం
గానవ్వచ్చియుఁగూడ భేదపడియెం గంఠస్వరం, బట్టువే
యీసీసృష్టిని దేనికయ్యదియె ప్రత్యేకత్వముం జెందునే
ప్రాణిప్రాణియుఁ, జిత్రమెంతటి ప్రభావంబయ్యా మృ.... 88

ఒడలిం గాలిచివేసు భస్మమయి యెందో యెందునో చేసుకై
పడి జీవాణువుకేని దేహ మిది పోవన్ జన్మ మున్నప్పుడుం
డెడి కర్మానుగుణమ్ముగాఁ జనెడినో సీపస్సుచే నెక్కడె
క్కడికో. సృష్టికి నిత్యనూతనత ఆకల్పింప మృ.... 89

బొందిన్ దోడ్కొనిపోక ప్రాణమునె కొంపో లాభమేముందునో
యుండీ భూమిని ప్రాణవాయు వెటులో యీ మేము జీవింప మా
యందుం గల్గినయట్టి ప్రాణమును నీ కష్టెమొ భావింప, ము
న్మందీ హింసయటంచు నీయెడనె యుద్భూతమ్మొ! మృ.... 90

ఒక నిత్యున్ సృజియింపలేవయితి నిత్యుండన్న పేరున్నయం
దుకు, నీకీ యిహలక్షణం బెఱుఁగరాదో ? కీటకంబేని కీ
టకమున్ సృష్టియొనర్పఁగాఁ గలిగియుండం గావలెన్, బాల్యపా
లకసంబంధము శక్తి చాల కెటు నిల్వంజాలు మృ ... 91

నీ వాలాగున శాశ్వతుండ వగుచున్ నీవల్ల జన్మించు మా
కే వల్లన్ ఘటియిల్లుచున్నవొ కదా ! యీచావు లీపుట్టుకల్
మావల్లన్ జనియించువారల కిఁకన్ మాపై ఖరుల్ రాఁగ నే
లా వర్తింపదొ నీదు మాదునెడ నీయంశమ్ము మృ ...          92

గతకర్మానుభవమ్ము దీఱఁగనె యీకాయమ్ము ద్రిప్పించి ప్ర
స్తుత కర్మానుభవమ్ముకోసము మఱేదో కాయముం జూతువో
ప్రతిప్రాణమ్ము ప్రపంచవాసనలు దీఱన్ బైనిఁ కేనాదొ నీ
గతమై లీనతనొందునేమొ పరమాకాశాన ? మృ....          93

ఒక యుచ్ఛ్వాసముతోనె ప్రాణములనెన్నో మాటికిన్ నీవు లో
నికి గొంచున్ ఘువికన్నిటిన్ విడుతువా నిశ్వాసరూపమ్ముగా
నకలంకా ! విషవాయువు ల్గొనుచు మాయందుండి వృక్షమ్ము లె
ట్లిక మార్చిచ్చునొ శుద్ధవాయువుల నీ విట్లేన ? మృ....          94

చూడంజూడ మహాశ్మశాన మనిపించున్ నాకు నీలోక మిం
దేదన్ గాలిచఁబోవ నేరిపయినో యే వేయుచున్నట్టులే
లో శక్యమ్మెయ్యెదిఁ గాని యమహిమ యాలోనే నివారించి నీ
శ్రీనారంగమటన్నపాట స్మృతిఁ గిలించు మృ....          95

ఆభూతమ్ములతోనె యున్నయెడఁ గావన్నారె యేరైన? నీ
వీభూమిన్ బరపంచిసంతతిని నేఁ డీఁవంగఁబోనందువే
నీభారమ్ము వహింప నింక నెవఁడో నీయుబ్బ యున్నట్టులన్
లాభంబేమియు లేదిఁకన్ దిగుము కైలాసము మృ ... 96

పోమో, రామొ యిహమ్మునం దిరిగిరాఁబోకుండఁ గొంపోదువే?
యీ మమ్మందఱ నెత్తిఁ బెట్టికొని యూరేగంగ నెంతున్నదో
యేమో, ఆపరలోకమున్ వెలుగునో యీవిచ్చు నాజ్ఞావిధిన్
మా మా ప్రాణులతోడి పాటుగనె మర్మంబేమొ? మృ.... 97

ఒక కన్ గ్రుడ్డుననున్న నీలిమను సూర్యున్ జంద్రుఁ సర్వప్రపం
చకమున్ లేవగ లొక్కమైఁ బ్రతిఫలింపం జేయుదేకాక త
త్సకలక్రీడ యనంబిపం డొలిచి చేతంబెట్టుచున్నట్లు దృ
ష్టికినిం బెత్తువు భక్తకోటి కొకఁడద్దే నీకు మృ ... 98

నిలువన్ బ్రార్థనచేయుచుండిన కొలందిన్ సౌఖ్యమే కష్టమై
తొలగింపంగ యతింపనున్న కొలఁదిన్ దుఃఖమ్మె సౌఖ్యమ్ము కాఁ
గలదేమోకన! యెందు లేర్పడిన తర్కాంబున్ వితర్కాంబు, లీ
యిలనే స్వర్గమొసర్చు స్వర్గమణివై యీవుండ మృ .. 99

ఇహమందున్ బరమందు నొక్కగతిగా నిష్టమ్ము గల్పించుచున్
బహుళార్తిన్ దొలఁగించిపైచినది నీ పంచాక్షరీమంత్ర, మా
మహనీయంబగు స్పర్శవేధి యనుచున్ మాకుండినన్ జాలుఁ బ్ర
త్యహముంబాయక, యేది యింక నినుఁ గోరంబోము మృ ...100

నీ నామమ్ము జపమ్మొనర్చిన కొలందిన్ విశ్వగానమ్ముగా
నానాటన్ బరిణామమొంది యటుపైనన్ బ్రహ్మగానమ్ముగా
రాసున్ రాను ధ్వనించి చోస నిపు డుఱ్ఱుట్లూగు నింకెందునన్
లీనంబౌటకొ, తృప్తి యాత్మ కెటులన్ లేదయ్యె మృ.... 101

ఆ కన్పట్టిన ధ్యానముద్ర భవదీయాలోకనావాప్తిచే
నీ కన్గప్పెడి యోగనిద్రయయి తండ్రీ! చిత్త మీనాటికిన్
లోకం బేదొ యికొక్కలోకమయినట్లున్ బొందికైలాసమై
వైకుంఠం బరచేత నున్నయటులన్ వర్తించు మృ.... 102

నాలోఁ గొన్నిదినాలనుండి యెవఁడో నాగస్వరం బూదుచున్
మూలాధారమునే కదల్చెదిసి, తన్మూలమ్మునంజేసి కాఁ
బోవన్ శ్వాసయె యాడఁగాదొడఁగు నెట్టున్ దేవతాసర్పమై
పోవంజూడఁగ నీవే యిందుకు గతంబో యేమొ మృ.... 103

## మృత్యుంజయ స్తవం

పటాటాముల్ పడుకారణమ్మననో, నీపై నొక్కటే ధ్యాసనో,
చలసంబన్నదెపోయి స్థాణువుగ నీ చందాన నిల్చెన్ మన
శ్శిల, స్థాణుండ పిఁ కావహింపుము ప్రతిష్ఠింపంగ నీపేరున౯
గలుగంబోవునో యేమొ పూజలు పురస్కారాలు మృ.... 104

ఎల్లన్ నీవయిపోయి, నీవు తలపై ఏచిన్నిపువ్వట్లొ జా
బిల్లిన్ దాలిచియుండ, వెన్నెలలుగా విశ్వాస నీకాంతులే
వెల్లింగొల్పెడునట్టు లున్నయవి యీ వేళావిశేషమ్ముచే
వెళ్ళంబుచ్చకు దీని, నింక మనసే వేఱయ్యె మృ.... 105

లోకమ్మందునగాక వెన్నెలలు లోలోఁ గాయునట్లుండె, న
య్యాకాశమ్మననున్న జాబిలియు నాయందున్న డెందమ్ము ని
ట్లేకాకారతనొంద నేమిగతమో, యీ యాత్మ సంబంధమున్
నీకా పుణ్యముచేత నేర్పడుటగానే తోఁచు మృ.... 106

నా పంబోలి ప్రయాణమైనది మహానంద ప్రవాహమ్ములో
ఛాపం బెచ్చటికో. కనుల్ పగిలిపోవంజొచ్చు ధావళ్యమే
లావణ్యం బతిగణ్యమే యెటులు కైలాసమ్మికో బొందినే !
కైవల్యమ్మికో జీవముండగనె ! నిక్కమ్మొక్కో ! మృ.... 107

ఏరో వెన్నెలచీకటుల్ కలిసిన ట్లీ పర్వతాగ్రాన ను
న్నారే, యొక్కరిలోన నింకొకరు లీనంబౌచు నున్నట్లులన్
వేఱౌచున్నటు గానుపించెదరు కానీ వారికేవారు ప
ట్టీరే! యాదిపురాణదంపతులుగారే వారు మృ.... 108

## శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారి రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 | కాంతం కైఫీయతు | 1 | 0 | 0 |
| 2 | కాంతం కాపురం | 1 | 0 | 0 |
| 3 | కాంతం | 1 | 0 | 0 |
| 4 | నేనూ మాకాంతం | 1 | 0 | 0 |
| 5 | మునిమాణిక్యం నాటికలు | 1 | 0 | 0 |
| 6 | మునిమాణిక్యం కథలు | 1 | 0 | 0 |
| 7 | ఉపాధ్యాయుడు | 1 | 0 | 0 |
| 8 | తిరుమాళిగ | 1 | 0 | 0 |
| 9 | మేరీ కహానీ | 1 | 0 | 0 |
| 10 | దాంపత్య జీవితం | 1 | 0 | 0 |
| 11 | రేడియో నాటికలు | 1 | 0 | 0 |
| 12 | రాధబాబు | 1 | 0 | 0 |
| 13 | శరద్రాత్రులు | 1 | 0 | 0 |
| 14 | రుక్కుతల్లి | 1 | 0 | 0 |
| 15 | యదార్థ దృశ్యాలు | 1 | 0 | 0 |
| 16 | హాస్యకథలు | 1 | 0 | 0 |
| 17 | తల్లిప్రేమ | 1 | 0 | 0 |
| 18 | కథానికలు | 1 | 0 | 0 |
| 19 | దీక్షితులు | 1 | 0 | 0 |
| 20 | తగూ నెం. త్రీ | 1 | 0 | 0 |
| 21 | వినోద వ్యాసములు | 1 | 0 | 0 |
| 22 | నా స్నేహితులు | 1 | 0 | 0 |

వలయువారు:—

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి

## శ్రీ మాధవపెద్ది బుచ్చి సుందర రామశాస్త్రిగారి

| | | | | |
|---|---|---|---|---|
| 1 | ఉమర్ ఖయాం | 1 | 0 | 0 |
| 2 | బృందావనం | 1 | 0 | 0 |
| 3 | శబరి | 1 | 0 | 0 |
| 4 | ఫంచవటి | 1 | 0 | 0 |
| 5 | శృంగార చాటువులు | 1 | 0 | 0 |
| 6 | మృత్యుంజయం | 1 | 0 | 0 |
| 7 | సుభాషితము | 1 | 0 | 0 |

## శ్రీ వేదాంతకవిగారి

| | | | | |
|---|---|---|---|---|
| 1 | కెరటాలు | 1 | 0 | 0 |
| 2 | కవితా సంస్థానం | 2 | 0 | 0 |
| 3 | అవ్వాయ్ చువ్వలు | 0 | 12 | 0 |
| 4 | దండయాత్ర | 1 | 0 | 0 |
| 5 | వరదలు | 1 | 0 | 0 |
| 6 | గడ్డుగ్గాయి | 1 | 0 | 0 |
| 7 | చిసరసాలు | 0 | 8 | 0 |
| 8 | భగవన్మతభాష్యం 1 వ భాగము | 1 | 4 | 0 |
| 9 | డిటో 2 వ భాగము | 1 | 0 | 0 |
| 10 | నాయుడుబావ | 1 | 0 | 0 |

## శ్రీ విశ్వనాధ సత్యనారాయణగారి

| | | | | |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రపౌరుషము | 0 | 6 | 0 |

వలయువారు:—

**శ్రీ సత్యనారాయణ బుక్ డిపో**

**రాజమంద్రి**